


keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం, 30 నవంబర్ 2022 పేజీలు : 08

## ఆర్టీసీలో కార్మికులపై

# పనిభారాన్ని తగ్గించాలి

**భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి**

సిఐటియు ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిమాండ్ తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా విధించిన ఆంక్షలు రద్దు చేయాలని కార్మిక సంఘాల కార్యక్రమాల నిర్వహణకు అనుమతివ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి లింగమూర్తి డిమాండ్ చేశారు ఎస్ డబ్ల్యు ఎఫ్ భద్రాచలం డిపో అదో మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు కిలోమీటర్ల సంఖ్యను పెంచి కార్మికులపై తీవ్రమైన పని భారాన్ని పెంచుతున్నారని మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకుండా ఆంక్షలు విధించడం ప్రభుత్వమే రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక హక్కుల్ని కాలు రాయటం కిందికి వస్తుందని పేర్కొన్నారు ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం బకాయిపడిన 850 కోట్ల సిసిఎస్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పట్టుదలతో పోరాడాలని సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వెహికల్ చట్టం ప్రజా రవాణా వ్యవస్థకు ఉరితాడు లాంటిదని పేర్కొన్నారు మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతాయని ఆ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మతం ప్రాతిపదికన కార్మిక వర్గ ఐక్యతను బిజెపి ప్రభుత్వం మొక్కలు చేయాలని చూస్తుందని విమర్శించారు మతం భక్తి మత విశ్వాసాలు వంటి వ్యక్తిగతమైన అంశాలను బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుం టుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రకృతి వనరులను కార్పొరేట్ కంపెనీలకి ధారాధత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రజా రవాణాను కాపాడుకోవడం ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోవడం కార్మికుల బాధ్యత అని పేర్కొన్నారు ఆర్టీసీకి వస్తున్న నష్టాలలో అత్యధిక భాగం కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న డీజిల్ రేట్లు డీజిల్ పై విధిస్తున్న పన్నును వల్లే ఆర్టీసీకి నష్టం వస్తుందని సిఐటియు



పేర్కొన్నది ఆర్టీసీని లాభాల బాటలో తేవాలి అంటే ప్రభుత్వం ఆర్టీసీకి బడ్జెట్లో రాయితీలు కల్పించాలని లాభా పేక్షతో కాకుండా ప్రజా సంక్షేమం ప్రజాసేవ కోణంలో ఆర్టీసీని ప్రభుత్వాలు చూడాలని సిఐటియు నేతలు పేర్కొన్నారు ఈ మహాసభలో ఎస్ డబ్ల్యు ఎఫ్ సీనియర్ నేత ఎం.ఎన్.రెడ్డి రీజియన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడారు మహాసభకు డిపో కమిటీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించగా సిఐటియు పట్టణ కన్వీనర్ వెంకట రామారావు ఎస్ డబ్ల్యూ ఎఫ్ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ ఎస్ నారాయణ ముత్తయ్య డిపో కార్యదర్శి ప్రతాప్ నాయకులు కేకే ప్రసాద్ డి ఎన్ రావు బాలకృష్ణ నాగమణి కవిత దుర్గా చారి బంగారు రాజు రామరాజు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్స్‌లో

## హెల్త్‌కార్డుల పంపిణీ

**ఖమ్మం,నవంబర్29(కెరటం ప్రతినిధి)**

స్టేషన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి పక్కన పులిపాటి కాంప్లెక్స్ లో ఉన్న కావ్య హాస్పిటల్స్ వారు ప్రత్యేక హెల్త్ కార్డ్ లను విడుదల చేసారు. తక్కువ వయసు, ఎక్కువ అనుభవం, అపార అనుభ విజ్ఞురాలు, ప్రత్యేక వైద నిపును లు కావ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయిలో నిరుపేదలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ హెల్త్ కార్డులను ప్రవేశపెట్టామని అన్నారు. వైద్య పరీక్షలో మరియు కాన్సులెన్స్ ఫీజులో ప్రత్యేక రాయితీ ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి మహిళా జనరల్ ఫిజీషియన్ మరియు ఎండోక్రై నాలజిస్ట్ అలాగే డయాబెటాలజిస్ట్ అని తెలిపారు, కావ్య హాస్పిటల్స్ సదుపాయాలు ప్రజలకు 24/7 ఎమర్జెన్సీ మరియు అందుబాటులో ఉంటుందని అలాగే అంబులెన్స్, వెంటిలేటర్ సదుపాయలు కలదని, అత్యవసరమైతే వేరే కన్సరెన్స్ డాక్టర్లను కూడా సంప్రదిస్తామని పేర్కొన్నారు. కావున ప్రజలందరూ తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావ్య హాస్పటల్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ధైర్యంగా ఉండండి

## దెందుకూరులో పలువురు బాధితులకు జడ్పీ చైర్మన్ లింగాల కమర్‌రాజు ఓదార్పు



**ఖమ్మం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

మధిర మండలం, దెందుకూరు గ్రామంలో మంగళవారం నాడు సాయంత్రం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పర్యటించారు అందులో భాగంగా ఇటీవల మృతి చెందిన పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ముందుగా కాలనీ లో ఇటీవల మరణించిన పగిడిపల్లి రత్నాబాబు, బయ్యారపు గోపి, పగిడిపల్లి రామారావు వాళ్ళ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి ధైర్యం చెప్పారు అలానే మాజీ ఎంపీటీసీ, టీ.ఆర్.ఎస్ నాయకులు షైక్ జాన్ బీ ,గాలిబ్ ల కుమారుడు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, యూత్ విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి, పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, యువజన విభాగం మండల అధ్యక్షుడు అబ్బూరి రామన్, దెందుకూరు గ్రామశాఖ అధ్యక్షుడు అమిరినేని వెంకటేశ్వరరావు, నాయకులు కొల్లూరి శ్రీనివాసరావు, గుర్రం అచ్యుత్ రావు, కోట శ్రీనివాసరావు, ఉద్దండ్, నాగబాబు, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ లు బోషెట్టి గోపాలరావు, గద్దల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.





## కోడిరెక్క చెన్నయ్యకు

## సుడాచైర్మన్ 'బచ్చు' నివాళి

**ఖమ్మం, నవంబర్29 (కెరటం ప్రతినిధి)**


స్థానిక రాపర్తి నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ అడిషనల్ రిజిస్ట్రార్ (కో.ఆపరేటివ్) కోడిరెక్క చెన్నయ్య పార్థివ దేహానికి సుడాచైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ విలువలతో కూడిన జీవితాన్ని గడిపి అకాలమరణం చెందిన చెన్నయ్య మృతి తీరనిలోటన్నారు. చెన్నయ్య తన జీవితాంతం ఆదర్శవంతమైన జీవితం గడిపారని గుర్తుచేసుకున్నారు. విజయ్ ఆర్.జె.సి కృష్ణ, కార్పొరేటర్ రాపర్తి శరత్, జక్కుల లక్ష్మయ్య. కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు.

## గాంధీనగర్‌లో పలువురికి
# ఎమ్మెల్యే సండ్ర ఓదార్పు

**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల వార్డుకు చెందిన వెంపాటి వీరయ్య, ఇనపనూరు గోపయ్య, జొన్నలగడ్డ కృపమ్మ, నల్లగట్ల వెంకటేశ్వరరావులు పలు కారణాల చేత మరణించగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి ఇళ్ళకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పుష్పాంజలు ఘటించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వార్డుకు చెందిన బుద్ధ నగేష్ అనారోగ్యానికి గురై హాస్పటల్ నందు వైద్యం చేయించుకుని రాగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వార్డుకు చెందిన బుల్లోడు భాగ్యలక్ష్మి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలవగా వారిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు,వార్డ్ కౌన్సిలర్ గుండ్రా రాఘవేంద్ర, వార్డు అధ్యక్షులు వెనిగళ్ళ గోపి, బాబు, బాలకృష్ణ, జొన్నలగడ్డ కృష్ణ, జే కృష్ణ, వేముల ప్రసాదు తదితరులు ఉన్నారు.









## ఉద్యోగుల సమస్యల పట్ల
# చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఎన్జీఓస్ కల్లూరు తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్ మరియు వివిధ విభాగాలకు చెందిన జిల్లా నాయకులు సమక్షంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బదిలీ పై వెళ్లిన కార్యవర్గ సభ్యులస్థానంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కల్లూరు తాలూకా యూనిట్ నూతన ఉపాధ్యక్షులుగా వి. కిరణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ.ఎం చార్లెస్, వైస్ ప్రెసిడెంట్ 2 శ్రీనివాస్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా తిరుపతిరావు, ఈసీ మెంబర్ గా రంగారావు, ఈసీ మెంబర్ శామ్యూల్ ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు



అఫ్జల్ హాసన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల చిత్త శుద్ధితో పని చేస్తున్న సంఘం ఒక్క టీఎన్జీఓ సంఘమేనని, ఉద్యోగులు అందరు సంఘ సభ్యత్వం తీసుకోవాలని, తాలూకా యూనిట్ లు పటిష్ఠం చేసే దిశగా పనిచేస్తున్నాం అని, దానిలో భాగంగా జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, స్థానికి శాసన సభ్యులు మిత్రులు సండ్ర వెంకట వీరయ్యగారు, జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్ సహకారంతో కల్లూరు, సత్తుపల్లి తాలూకా యూనిట్ కార్యాలయాల నిర్మాణం చేపడతామని, ఇప్పటికే ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య దానికి హామీ ఇచ్చియున్నారని, త్వరలోనే వారి సహకారం తో నిర్మాణాలు పూర్తి చేయిస్తామని అన్నారు. వారికీ ఉద్యోగులు సహకరించి నియోజక వర్గ అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కల్లూరు యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్, కార్యదర్శి సవర్జన్ పాల్ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్ లు రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రవి జిల్లా కోశాధికారి భాగం పవన్ జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్ ఖమ్మం నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి స్వప్న, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు పిరంగి శ్రీను, పురుషోత్తం రెడ్డి, ఇర్రిగేషన్ ఫోరమ్ అధ్యక్షులు బాబాగారు, వివిధ శాఖల ఉద్యోగులు, యూనియన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## పిట్ల గోపి ను అభినందించిన
# జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర, కెరటం న్యూస్**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన పిట్ల గోపి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ నేషనల్ టీంకు సెలెక్ట్ అయిన సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అభినందించారు. మంగళవారం సాయంత్రం మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుని మడుపల్లి గ్రామ నాయకులతో పాటు కలసిన పిట్ల గోపి ను లింగాల కమల్ రాజు గారు శాలువా తో సన్మానించడం తో పాటుగా స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మన మధిర ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు త్వరలో జరగనున్న ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీల్లో నేపాల్ పై మన దేశ జట్టు లో గోపి అడనున్నాడు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు
# అండగా ఉంటాం



**హైదరాబాద్, కెరటం న్యూస్**

నాయిబ్రాహ్మణులకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి తీన్నరు హరీశ్‌రావు హామీ ఇచ్చినట్టు ఆ సంఘం రాష్ట్ర కమిటీలు తెలిపాయి. హైదరాబాదులో గౌరవ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావుని ఆయన నివాసంలో కలిసి గతంలో చవర వృత్తిలోకి రిలయన్స్ ప్రైవేటు పెట్టుబడిదారులు రాకుండా నిరోధించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ విషయాలపై మంగళవారం మంత్రి దృష్టికి మళ్లీ తీసుకెళ్లడం జరిగింది. వెంటనే మంత్రి స్పందించి మీరు గత వారం రోజుల కిందట ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రభుత్వం పరిశీలించింది నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వము అండగా ఉండి రిలయన్స్ లాంటి సంస్థలు చౌరవృత్తిలోకి రావని వారికి అడ్డుకట్ట వేస్తామని చెప్పడం జరిగింది మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికిధన్యవాదాలు కేటీఆర్ కి, హరీష్ రావుకి నాయి బ్రాహ్మణ సమాజం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోడి రెక్కల చెన్నయ్యకు
# గుంతేటి వీరభద్రం నివాళులు

**మధిర, కెరటం న్యూస్**

కోడి రెక్కల చెన్నయ్య పార్థివ దేహానికి సామాజిక ఉద్యమ కారులు, మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



భద్రాచలం, కెరటం న్యూస్

భద్రాచలం జూనియర్ కాలేజ్ రోడ్ నందు గల శ్రీ షిర్డి సాయిబాబా వారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గం.5-00 నుండి స్వామి వారికి రుద్రాభిషేకం అష్టోత్తర నామర్చనలు ఆలయ పూజారి భైరవభట్ల. వెంకటరత్నం అధ్వర్యంలో నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఉదయం గం 9-30 నుండి నాగదేవత కు కుంకుమ పూజ నిర్వహించి మహిళ భక్తులకు అమ్మవారి పసుపు కుంకుమలు పూజారి అందచేసినారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దివంగత లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత మాగంటి సూర్యం సారధ్యంలో నిర్మించబడిన ఈ దేవాలయం దినదిన అభివృద్ధి చెందుతుందని చెప్పాలి మాగంటి సూర్యం మరణానంతరం వారి కుమారులైన మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయటంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని సదుపాయాల్ని కల్పిస్తున్నారు మంగళవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి పర్వదినాను పురస్కరించుకొని మాగంటి కుటుంబ సభ్యులు దగ్గరుండి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఇటువంటి లోటు పాటు లేకుండా నిర్వహించారు. కళ్యాణానికి వచ్చిన వందలాది భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి అన్ని వసతుల్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి

# సిఐటియు ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్

భద్రాచలం కెరటం న్యూస్

తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా విధించిన ఆంక్షలు రద్దు చేయాలని కార్మిక సంఘాల కార్యక్రమాల నిర్వాహణకు అనుమతివ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ కార్యదర్శి లింగమూర్తి డిమాండ్ చేశారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ భద్రాచలం డిపో అదో మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు కిలోమీటర్ల సంఖ్యను పెంచి కార్మికులపై తీవ్రమైన పని భారాన్ని పెంచుతున్నారని మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకుండా ఆంక్షలు విధించడం ప్రభుత్వమే రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక హక్కుల్ని కాలు రాయటం కిందికి వస్తుందని పేర్కొన్నారు . ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం బకాయిపడిన 850 కోట్ల సిసిఎస్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మతం భక్తి మత విశ్వాసాలు వంటి వ్యక్తిగతమైన అంశాలను బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రకృతి వనరులను కార్పోరేట్ కంపెనీలకి ధారాధత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలపై ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను కాపాడుకోవడం ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోవడం కార్మికుల




బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్టీసీకి వస్తున్న నష్టాలలో అత్యధిక భాగం కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న డీజిల్ రేట్లు డీజిల్ పై విధిస్తున్న పన్నును వల్లే ఆర్టీసీకి నష్టం వస్తుందని సిఐటియు పేర్కొన్నది. ఆర్టీసీని లాభాల బాటలో తేవాలి అంటే ప్రభుత్వం ఆర్టీసీకి బడ్జెట్లో రాయితీలు కల్పించాలని లాభా పేక్షతో కాకుండా ప్రజా సంక్షేమం ప్రజాసేవ కోణంలో ఆర్టీసీని ప్రభుత్వాలు చూడాలని సిఐటియు నేతలు పేర్కొన్నారు. ఈ మహాసభలో ఎస్‌డబ్ల్యుఎఫ్ సీనియర్ నేత ఎం.ఎన్.రెడ్డి రీజియన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడారు. మహాసభకు డిపో కమిటీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించగా సిఐటియు పట్టణ కన్వీనర్ వెంకట రామారావు, ఎస్ డబ్ల్యు ఎఫ్ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ ఎస్ నారాయణ, ముత్తయ్య, డిపో కార్యదర్శి ప్రతాప్, నాయకులు కేకే ప్రసాద్, డి ఎన్ రావు, బాలకృష్ణ, నాగమణి, కవిత, దుర్గా చారి, బంగారు రాజు, రామరాజు, కమలాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మా రాజు.. మన వద్దిరాజు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రఘునాథపాలెం మండలం జాన్ బాద్ తండా అంగన్ వాడి కేంద్రంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్థులు ఎంపి వద్దిరాజు రవిచంద్రను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ను పంపి సమస్య ను తెలుసుకున్నారు. అంగన్ వాడి కేంద్రానికి అవసరమైన 4 పెద్ద బల్లలు , 10 కుర్చీలు , బీరువాను మంగళవారం గ్రామస్థుల సమక్షంలో అంగన్ వాడి కేంద్రానికి అందజేసారు. 30 వేలు విలువచేసే ఫర్నీచర్ సమకూర్చడం పట్ల హర్షం వ్యక్త పరిచారు.. ఈ కార్యక్రమంలో ఆకుల గాంధీ తో పాటుమున్నూరుకాపు సంఘం నాయకులు రాజోలు నరసింహారావు, టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు మత్తి వెంకటేశ్వర్లు ,సర్పంచ్ మాలోత్ పద్మ,ఎంపిటిసి కళింగ రెడ్డి, ఉప సర్పంచ్ బుక్యా సాల్కో, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడా భీమా, మాతృశాఖ అధ్యక్షుడు బాణోత్ కిషన్,అంగన్ వాడి టీచర్ విజయా,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై జరుగుతున్న దాడులను ఖండించాలి




భద్రాచలం, కెరటం న్యూస్

హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భద్రాచలం క్రాంతి విద్యాలయం కరస్పండేట్ సమత ఆధ్వర్యంలో స్టూడెంట్స్ కి అవగాహన సెమినార్ భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ నిర్వహించారు. ఈ సెమినార్ను ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి మాట్లాడుతూ స్టూడెంట్ పై రోజు రోజుకి అత్యాచారాలు పెరిగిపోతున్నాయి అని ఆమె మాట్లాడటం జరిగింది. ఈ సెమినార్లో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు యూ.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి చిన్న పిల్లలు అని చూడకుండా ఈ మధ్యకాలంలో అత్యాచారాలు హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి ఇవి ఆపడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని ఆమె మాట్లాడటం జరిగింది .ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి స్టూడెంట్స్ మీరందరూ చైతన్యవంతులుగా విద్యార్థులు ఎదగాలి హింసను, అత్యాచారాలను, హత్యలను జరగకుండా మీరు ధైర్యంగా ఎదుర్కోవాలి ఏ రంగాల్లోనైనా విద్యార్థులు బలహీనులు కారు విద్య రంగాల్లోనూ, క్రీడా రంగాల్లోనూ, సంస్కృత రంగాల్లోనూ, ఉద్యోగాల్లోనూ కుటుంబాలను కాపాడుకునే దానిలోను ,ఎవరెస్టు శిఖరాలు ఎక్కే దానిలోను మీరు తక్కువ కారు ఏ సమస్య వచ్చినా విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కోవాలి. దుర్మార్గులకు బుద్ధి చెప్పాలి అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లాయర్ నర్మదా మాట్లాడుతూ మహిళలకు స్టూడెంట్స్ కి మీకు తెలియనివి ఎన్నో చట్టాలు ఉన్నాయి కానీ మీ కోసం చాలా చట్టాలు ఉన్న అవి మీరు తెలుసుకోలేకపోతున్నారు. ఆ చట్టాల ద్వారా మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు కొన్ని చట్టాలకు సంబంధించి టోల్ ఫ్రీనెంబర్స్ ఉన్నాయి. వాటిద్వారా మీసమస్యను పరిష్కరించుకోవచ్చు ముందుగా మీరు ధైర్య శక్తిని కోల్పోకుండా ఉండాలి మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీరు చట్టాల ద్వారా మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డి లక్ష్మి మాట్లాడుతూ హత్యలు ,హత్యాచారాలకు పాల్పడిన దుర్మార్గుల నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో స్టూడెంట్స్ కి తెలియజేశారు .మీ కెరియర్ స్కూల్ నుంచి ప్రారంభం అవుతుంది మీ కెరీర్ మీద ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే కనుక మీరు ఆడ పులిలాగ ఎదుర్కోవాలి. మీ భవిష్యత్తును మీరు కాపాడుకోవాలి. మీరు ఎంచుకున్న రంగాల్లో మీరు ఎదగాలి మీకు ఏమైనా సమస్య వస్తే ధైర్యంగా మీరు మాకు తెలియజేయాలి. ఐద్వా మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి విద్యాలయం స్టూడెంట్స్ 8 త్, నైన్త్ ,టెంత్ విద్యార్థులు,టీచర్స్ తదితరులుపాల్గొన్నారు

# త్రివేణి విద్యార్థినుల ప్రతిభ



భద్రాచలం, కెరటం న్యూస్

భద్రాచలం పట్టణంలోని త్రివేణి స్కూల్ నందు చదువుకుంటున్నటువంటి విద్యార్థినిలు మొన్న ఇల్లందులో జరిగినటువంటి సాంఘిక విజ్ఞాన పోటీలో ఇద్దరు విద్యార్థినులు జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిలో జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో ఎంపికైన జి, ఆర్, వి, ఎస్, అమృత వర్షిని నీ మరియు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని గెలుపొందినటువంటి ఎస్ ,యశస్విని ని ఈరోజు భద్రాచలం త్రివేణి స్కూల్ నందు స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఎంతో ఘనంగా సత్కరించారు, స్కూల్ విద్యార్థినులను స్కూల్లో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నటువంటి ఎస్, నాగలక్ష్మి వీరికి తగిన విధంగా పోటీలో ఎలా పాల్గొనాలి ఎలా గెలుపొందాలని మెలకువలు చెప్పినారు, గెలుపొందినటువంటి విద్యార్థినులను గురించి మరియు విద్యార్థిని విద్యార్థుల గురించి స్కూల్ ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు మరియు ఇటువంటి పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు ఎలా పాల్గొనాలి ఎలా గెలుపొందాలి అని విద్యార్థిని విద్యార్థులతో పాటు అధ్యాపక బృందానికి తెలియజేసినారు, ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కాను మిల్లి విమలాదేవి, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ బాబురావు సార్, అక్ష మిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న

# ఘనత అల్లం నారాయణదే

- టీజేఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాస్
- ఇల్లందు పట్టణంలో సందడిగా యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమం

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందడం హర్షనీయమని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఇల్లందు పట్టణంలోని అయితా ఫంక్షన్ హాల్‌లో టీజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందడిగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఇల్లందు జర్నలిస్టులు పలు సమస్యలను యూనియన్ జిల్లా కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వారు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి






చేస్తామని జిల్లా కమిటీ హామీ ఇచ్చింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ కృషి మరువలేనిదన్నారు. కరోనా కాలంలో జర్నలిస్టులను ఆదుకున్న ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం పిల్లల చదువుకులకి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు. అల్లం నారాయణ సారథ్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారి అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. జర్నలిస్టుల యూనియన్లకు అతీతంగా అల్లం నారాయణ సేవలు చిరస్మరణీయమన్నారు. హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఆరోగ్య సేవలు అందుతున్నాయంటే అది అల్లం నారాయణ పుణ్యమే అన్నారు. టీజేఎఫ్ యూనియన్ అభివృద్ధికి యూనియన్ సభ్యులు కృషి చేయడంతో పాటు ఐక్యంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని కల్లోజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టి కొండ రవి, ఉపాధ్యక్షులు నరసింహారావు, మహమ్మద్ షఫీ, ప్రభాకర్ రెడ్డి అఫ్జల్ పఠాన్ కందుకూరి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా టీజేఎఫ్ జిల్లా కమిటీ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలను ఇల్లందు నియోజకవర్గ పాత్రికేయ మిత్రులు కొనియాడారు.

## ఆదివాసీలను అడవి నుండి

# గెంటివేయడం సరికాదు

- రాచరీక, ఫ్యూడల్ వ్యవస్థలా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు
- న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కర్నగట్ల సురేందర్

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**



ఫారెస్ట్ అధికారి చలమల శ్రీనివాసరావు హత్యను అడ్డంపెట్టుకుని ఎర్రబోడు గ్రామస్తులను, వారు ఉన్నటువంటి నివాస స్థలాలను వదిలి వెళ్ళిపోవాలని, పంచాయతీ అధికారులు తీర్మానించడం, అటవీ శాఖ అధికారులు, వారికి నోటీసులు ఇవ్వడం సరైనది కాదని, ఇది చట్ట విరుద్ధమైనదని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ అన్నారు. ఈ మేరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన విషయాలపై స్పందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలను తమ నివాస ప్రాంతాల నుంచి వెళ్ళగొట్టే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలను కాళీచేసి, వెళ్ళమనడం, చట్టవిరుద్ధమైనదని, ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.



## హోరాహోరీగా రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలు

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా డబల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు కొత్తగూడెం ఏరియా రామవరం సాధన గ్రౌండ్ నందు రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలు జరిగినవి. ఈ పోటీలో కార్పోరేట్, కొత్తగూడెం ఏరియా మధ్య పోటీ జరిగినది. ముందుగా టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న కార్పోరేట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. ఈ జట్టులో నిరంజన్ కుమార్ 35, పవన్ 25 పరుగులు చేశారు. కొత్తగూడెం ఏరియా జట్టులో అర్జున్ 2, సుమన్ 2 వికెట్లు, కొత్తగూడెం ఏరియా జట్టు కెప్టెన్ సాగర్ 3 వికెట్లు, నాగ మోహన్ 1 వికెట్, వినయ్ 1 వికెట్ సాధించినారు. తరువాత లక్ష్య ఛేదనలో కొత్తగూడెం ఏరియా జట్టు 6 వికెట్లు కోల్పోయి 17 ఓవర్లలో 113 పరుగులు చేసి కార్పోరేట్ మీద గెలుపొందింది. కొత్తగూడెం జట్టు బ్యాటింగ్‌లో సాయి రాకేశ్ 40 పరుగులు, అర్జున్ 35 పరుగులు, గౌస్ 10 పరుగులు, నాగ మోహన్ 10 పరుగులు చేసి కోతగూడెం జట్టును గెలిపించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ స్పోర్ట్స్ సూపెర్వైసర్ పాస్నెట్, స్పోర్ట్స్ కో-ఆర్డినటర్ జి.రాజశేకర్, జనరల్ కాప్టెన్ కే.శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైసర్లు కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు, కార్పోరేట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

జిల్లా కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో కొత్తగూడెం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మంగళవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ కోర్టు పరిధిలో పాత కేసులకు త్వరితగతిన పూర్తి చేయాలని, జైల్లో ఉన్న ముద్దాయిలకు వారికి సంబంధించిన కేసులను రోజువారీగా విచారించాలని, దొంగతనం జరిగిన ప్రాపర్టీ రికవరీ అయితే వెంటనే సంబంధిత ఓనర్‌కు ప్రాపర్టీని కోర్టు ద్వారా అందజేయుటకు సహకరించాలని తెలిపారు. పోలీసు అధికారులు త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి వెంట వెంటనే కోర్టులో చార్జీషీట్లు దాఖలు చేయాలని పేర్కొన్నారు. కేసులో ఉన్న కక్షిదారులు గాని, ముద్దాయిలు గాని వారిపై వారంటూ అయి ఉంటే వెంటనే వారంటును అమలుపరచాలని, అమలుపరచనందున కేసులు వాయిదాలు పడి కేసులు పేరుక పోతున్నాయని పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఏం.శ్యామ్ శ్రీ, జి భానుమతి, ఆడేపు నీరజ భత్తుల రామారావు, కే దీప, జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ వినీత్, అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాదా కృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, ఏపీపీలు ఏన్.లావణ్య విశ్వశాంతి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కొత్తగూడెం ఎల్లందు డివిజనల్ ఇంజనీర్లు ఆర్ అండ్ బి డి భద్రాచలం ఎల్లందు జైలు అధికారులు లైజాన్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.





# రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మేధావులు దాదాపు మూడు సంవత్సరాలు పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారని న్యాయమూర్తి అన్నారు.మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా స్థానిక కోర్టు వెనకాల ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహం, చుంచుపల్లి మండలంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ పాఠశాలలో, విద్యాసంస్థలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను విద్యార్థులకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలను లీగల్ సర్వీసెస్ అథారిటీ, కొత్తగూడెం ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి డిసెంబర్ 2 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఈ సందర్భంగా తెలిపారు. చిన్నతనం నుంచి అంబేద్కర్ అనేక కష్టాలు పడి ఎన్నో అవమానాలను ఎదుర్కొని భారత రాజ్యాంగ నిర్మాతగ మన్ననలు పొందిన అతని జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు దిక్సూచి కావాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎండి సాదిక్ పాషా , లీగల్ సర్వీసెస్ మెంబర్స్ తోట మల్లేశ్వరరావు , మెండు రాజమల్లు, కాసాని రమేష్, లావణ్య,హాస్టల్ వార్డెన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.దీప







# సంపన్నుల కోసమే నూతన జాతీయ విద్యా విధానం

- పేదవర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రే నూతన జాతీయ విద్యా విధానం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

సంపన్నుల కోసమే నూతన జాతీయ విద్యా విధానమని, పేదవర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రే నూతన జాతీయ విద్యా విధానమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం అన్నారు. భద్రాచలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం-ఓ పరిశీలన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్ అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఉన్నత విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం శరవేగంగా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు గ్లోబల్ యూనివర్సిటీలను ఆహ్వానించడం హేయమైన చర్య అన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ సంపన్న వర్గాలకే చదువులు అన్న మాదిరిగా పాలకుల తీరు ఉందన్నారు. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలు భారతదేశానికి రావాలని ఈ విధానం స్వాగతం పలుకుతోందనీ, తద్వారా ప్రపంచ స్థాయి ఉన్నత విద్య కోసం మన విద్యార్థులు విదేశాలకు పోవాల్సిన అవసరం ఉండదనీ, చాలా ఖర్చు తగ్గుతుందనీ, స్వదేశంలోనే విదేశీ విద్యను నేర్చుకోవచ్చని చెబుతోందన్నారం. కానీ ఉన్నత విద్యాభివృద్ధి పేరుతో ఏర్పాటుచేసే ఈ ప్రయివేటు యూనివర్సిటీలు,అటానమస్ డిగ్రీ కాలేజీలు, విదేశీ విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్లు ఉండవు. అలాంటి ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తరగతుల్లోని పేదలకు చదువుకునే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు వందలాది మంది పాల్గొన్నారు.







# ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన అపూర్వ ఘట్టం

- సబ్బండ వర్గాలని ఏకం చేసిన ఆమరణ దీక్షే దీక్షదివాస్
- టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్
- కొత్తగూడెం నియోజకవర్గ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా దీక్షదివాస్
- కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మధుచంద్

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఆపూర్వ ఘట్టమని, సబ్బండ వర్గాలని ఏకం చేసిన ఆమరణ దీక్షే దీక్షదివాస్ అని టీఆర్ఎస్వీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొత్తగూడెం నియోజకవర్గ టీఆర్ఎస్వీ అధ్యక్షులు బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు నాయకత్వంలో దీక్ష దివాస్ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి విద్యార్థి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బత్తుల మధుచంద్ మాట్లాడుతూ ప్రాణాలకి తెగించి కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహారదీక్ష (నవంబర్ 29) ఫలితమే నేటి మన బంగారు తెలంగాణ రాష్ట్రం అన్నారు. కెసిఆర్ నాయకత్వం అందరు బలపరిచి జాతీయ స్థాయిలో సీఎం కేసీఆర్ వెంట అందరు నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ అధ్యక్షులు జూపెల్లి దుర్గ ప్రసాద్, జనరల్ సెక్రటరీ కంచర్ల రామారావు, బర్ల అన్వేష్, మండిగ రమేష్, బట్ట సాగర్, కంచర్ల ప్రవీణ్, దరువుల వెంకటేష్, దీపక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# ఆలయ నిర్మాణానికి ఎడవల్లి విరాళం

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం 7ఇంక్లైన్ ఏరియాలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహంకి టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి నిర్మాణం నిమిత్తం ఆలయ కమిటీ సభ్యులకు ఎడవల్లి పది వేల రూపాయలు అందజేశారు. మాల ధరించిన స్వాములకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథోటి పాల్, లక్మీదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి,కొలిపాక సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, మైనార్టీ నాయకులు ఫక్రోద్దీన్, ఎస్టీ సెల్ నాయకులు భూక్య శ్రీనివాస్, కమిటీ సభ్యులు బొక్క శ్రీధర్, బొక్క వెంకటేశ్వర్లు, రామ్మోహన్, రమేష్, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎలక్షన్స్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగులపై ఉందా..!?

- 11వ వేజ్ బోర్డు కాలపరిమితి నిండి 18 నెలలు గడిచినా పట్టించుకోరా..?
- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న జాతీయ కార్మిక సంఘాలు
- నేడు జరిగే వేజ్ బోర్డు మీటింగులో మెరుగైన వేజ్ బోర్డు సాధించాలి
- టీబీజీకేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్
- గనులు, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన



**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

ఎలక్షన్స్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగులపై లేదని, 11వ వెజ్ బోర్డు కాలపరిమితి నిండి 18 నెలలు గడిచినా పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు జాతీయ కార్మిక సంఘాలు వ్యవహరిస్తున్నాయని, నేడు జరిగే వేజ్ బోర్డు మీటింగులో మెరుగైన వేజ్ బోర్డు సాధించాలని టీబీజీకేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ డిమాండ్ చేశారు. మంగళవారం టిబిజికేఎస్ అధినాయకత్వం పిలుపు మేరకు. టీబీజీకేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో అన్ని గనులు ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ల పై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టీబీజీకేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ మాట్లాడుతూ ఎలక్షన్స్‌పైన ఉన్న శ్రద్ధ కనీసం ఉద్యోగులపై ఉన్నట్లయితే “18 నెలల ఐఆర్‌ను వెంటనే చెల్లించేలా తోడ్పడాలని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు పైన దృష్టి ఉంటే సమస్య పరిష్కరించడంలో దృష్టి పెట్టుకొని ముందుకు సాగాలి గాని, ముందస్తు ప్రణాళిక లేకుండా ఏదో సాధించమని గొప్పలు చెప్పడం మానుకోవాలని, కనీసం బుధవారం జరగబోవు వేజ్ బోర్డు మీటింగులో మెరుగైన వేజ్ బోర్డును సాధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 11 మెన్ కమిటీ సభ్యుడు కాపు కృష్ణ, రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమారస్వామి, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండి సత్తార్ పాష, జే.శ్రీరామ్ మూర్తి, శనిగరపు శంకర్, చెనిగరపు కుమార్, కే.నట్రాజ్, సుద్దాల నర్సింగం, మురళి కృష్ణ, సెంట్రల్ కౌన్సిల్, గూండ రాయలింగు, పొదిల శ్రీనివాసరావు, ఈ.మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, జీ.ఎం కమిటీ ఎం.కేశవరెడ్డి, చెన్నకేశవరావు, బ్రాంచ్ కమిటీ నిమ్మల రాజేశ్వరరావు, భీముడు, గడప రాజయ్య, నాయకులు, రాహుల్ రెడ్డి, సంజయ్, బాలేరు, రామ్ సింగ్, పోశం శ్రీనివాస్, రవికుమార్, చిరంజీవి, సవిర్, కృష్ణ, పి ఆర్ సి రెడ్డి, కె.వి.రెడ్డి, జయరాజ్, వెజ్జల శ్రీనివాస్, కొమురయ్య, డి.శేఖర్ బాబు, ఎండి జానీ, భాస్కర్, బాబుదిన్, లెనిన్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, కొత్తగూడెం ఏరియాలో ఉన్న అన్ని గనుల, ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి ఓపెన్ కాస్టు, డిపార్ట్మెంట్లలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రతిభకు రేగా పట్టం..

- జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎక్సలెంట్ విద్యార్థుల ప్రతిభ
- ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం నాడు ఇటీవల ఇల్లేందు సింగరేణి హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ మ్యాథమెటిక్స్ అండ్ ఎన్విరాన్ మెంట్ ఎగ్జిబిషన్ పోటీలలో భాగంగా మణుగూరు ఎక్స్ లెంట్ స్టార్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎండి .రెయాన్ నఫీజ్ ట్రాన్స్పోర్ట్ అండ్ ఇన్నోవేషన్ అనే నమూనాను ప్రదర్శించగా కేటగిరీలో మొదటి స్థానాన్ని గెలుచుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న రితీష్ అనే క్విజ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ.బయ్యారం గ్రామం 9వ తరగతికి చెందిన విద్యార్థిని మారం రెడ్డి నవీతారెడ్డి, అంబులెన్స్ సాధారణ పరిస్థితిలో గైడ్ తీసుకుంటూ వెళ్లవలసిన రూపొందించిన అంబులెన్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది. వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శాలువాలతో పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిదంటు ఏదీలేదని పేర్కొన్నారు. అదేవిధంగా చదువులో కూడా రానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు మానవీయ విలువలు పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, ప్రముఖ వ్యాపారవేత్త ముక్కు నర్సారెడ్డి, ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, బండారు నరేంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

కేంద్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.

మంగళవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ పేరుతో 7 శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 53 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వారికి ఎలా న్యాయం జరిగినట్లు అని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని,జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ సమాజాన్ని 70 ఏళ్ళుగా జాతీయ,ప్రాంతీయ పార్టీలు మోసం చేస్తున్న



వైనాన్ని బీఎస్పీ ఎండగడుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర అధ్యక్షులు ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కోసం కోటి సంతకాల సేకరణలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని 30వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఐఈకార్యక్రమంలో నాగుల రవికుమార్,మాలోత్ వీరు నాయక్,చేనిగారపు నిరంజన్ కుమార్,ఆకుతోట పవన్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు